# యావజ్జీవం

కనక ప్రసాద్



**కవిత:** యావజ్జీవం (డిలాన్ థామస్ కవిత ‘In My Craft or Sullen Art’ ప్రేరణతో)

**రచన:** కనక ప్రసాద్

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఫిబ్రవరి 2015

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=5073

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# యావజ్జీవం

చిత్తు కాయితం మీదో
ఉత్తి కూనిరాగం లాగో
నిలవనీయకుండా
సలపరించే పుండో
ఎటూ తోచని రాత్రి
కటికి చీకట్లోకే
అదాట్న కిటికీ తీసి
అనాది ప్రశ్నల గంప
తలకెత్తుకు మోస్తావో
సమాధి శిలువల స్మృతులు
తలొగ్గి మూచూస్తావో
మసి చేతుల తడి దస్తూరి
స్వర రాగ వ్యధా కస్తూరీ
పరిమళమే దినసరి కూలి
అనుకుని ఈ అరుగుల డాగుల మీద
పొగ చూరిన ప్రేమల నీడ
మగత నిద్రలో అటు నిటు జరిగే
సాదా జంటలు తడబడి తెరదించి
రాదారికి అటు దూరంగా తిరిగే
ఊదా సంగడి పువ్వుల కోసం
ఏనాడూ కొస నవ్వైనా నవ్వని
బింకపు అన్నల ఇంకిన కన్నుల లోతున
శంకించే తమ్ముల బొమ్ముల మాటున
పంకపు తడిలో ఇంకా మిణుకుమనే
చేతననే నీ వేతనమనుకొని
తెలవారే ఝామునకు

పొలమారే లోగొంతుకలో
శ్రోతలు కోరని ఈ వేకువ గీతం
మీ పెద్దల జన్యువు చేసిన నేరం
ఆజన్మాంతం నీకూ నీకూ నీకూ దూరాభారం
సగ సగమా పద పదమని నీకీ పద కారాగారం.

Inspiration: "In My Craft or Sullen Art" by Dylan Thomas

★

For Latest Telugu Books - Visit now:
Kinige
.com